# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

## విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి:** 4 **విషయం:** పరిసరాల విజ్ఞానం

**పాఠం పేరు:** కుటుంబ వ్యవస్థ - మార్పులు **వర్క్ షీట్:** 1

**అంశం/ భావన:** కుటుంబంలో కొత్త సభ్యులు చేరడం - పెళ్ళి – కుటుంబంలో వచ్చే మార్పులు

---

**కీలక భావనలు :**

- కుటుంబ సభ్యులు
- కుటుంబంలో మార్పులు

**అభ్యసన ఫలితాలు :**

విధ్యార్థులు ......

- పిల్లలు పుట్టడం వలన కుటుంబంలో కొత్త సభ్యులు చేరుతారని తెలుసుకుంటారు.
- పెళ్ళి జరగడం వలన కుటుంబ సభ్యులు చనిపోవడం వలన కుటుంబంలో మార్పులు వస్తాయని గుర్తిస్తారు.
- కుటుంబంలో కొత్త సభ్యులు చేరడం వలన కుటుంబ సభ్యుల పనిలో వచ్చే మార్పులను వివరిస్తారు.

**భావనల అవగాహన :**

కుటుంబంలో చిన్న పిల్లలు పుట్టడం వలన ఎవరికైనా పెళ్ళిళ్ళు జరిగినపుడు కొత్తగా సభ్యులు చేరతారు. ఆదేవిధంగా ఎవరైనా కుటుంబం వదిలి వెళితే ఆయా కుటుంబాలలో మార్పులు వస్తాయి. కుటుంబంలో మార్పులు వచ్చినపుడు వారు చేసే పనుల్లో కూడా మార్పులు చోటు చేసుకుంటాయి.

కింది ప్రశ్నలకు సమాధానాలను చదవండి.

1. కుటుంబంలో చోటు చేసుకొనే మార్పులకు కారణాలు రాయండి.

* కుటుంబంలో చిన్న పిల్లలు పుట్టడం వలన

* కుటుంబంలో ఎవరికైనా పెళ్లిళ్లు జరగడం వలన

* ఎవరైనా కుటుంబం వదిలి వెళితే ఆయా కుటుంబాలలో మార్పులు వస్తాయి.